
# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

సోమవారం | 24 | జూన్ | 2024 పేజీలు: 7


## మాజీ కౌన్సిలర్ కోడిరెక్క అమృతంవర్ధంతి సందర్భంగా
## నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్


2

# నూతనంగా మంజూరైన రోడ్లకు త్వరగా టెండర్లు పూర్తి చేయాలి

### ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తమ్ ఆదేశం



నడిగూడెం, జూన్ 23, ప్రజా జ్యోతి: కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో మంజూరైన నూతన రహదారులకు టెండర్లను త్వరగా పూర్తి చేసి పనులు చేపట్టాలని రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డితో కలిసి కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో మంజూరైన పనులపై ఆర్‌అండ్‌బి శాఖ ..మిగతా 2లో


5

## కోదాటి దశరథ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

## శ్రీ జయశంకర పాలిమర్స్ కంపనీలో
# భారీ అగ్ని ప్రమాదం


3

## అధికారుల నిర్లక్ష్యంతో
# పడకేసిన పారిశుద్ధ్యం



**అధికారులు దోమల వైపా? ప్రజల వైపా?**
**నెలల తరబడి దోమల మందే కరువాయే..**
**ఎంత చెప్పినా పట్టించుకునే నాధుడే లేడు..**
**పేరుకే ప్రత్యేక అధికారులు....**

మోతె జూన్ 23 (ప్రజాజ్యోతి): అసలే వర్షాకాలం ఆపై అనారోగ్య సమస్యల తో బాధ పడతారన్న సంగతి విధితమే. వర్షాకాలం వచ్చిందంటే దోమల స్వరవిహారం పెరుగుతుంది. పడకేసిన పారిశుద్ధం ,నిలిచిన మురికి నీరు కావచ్చు, వానతో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఎక్కడికక్కడ నీళ్లు నిలువడం వలన దోమల సంతతి పెరిగిపోతుంది. వాన కాలం కంటే ముందే జాగ్రత్తలు ..మిగతా 2లో



## నూతనంగా మంజూరైన రోడ్లకు త్వరగా టెండర్లు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

సీఈ మోహన్‌నాయక్, భవనాల శాఖ సీఈ రాజేశ్వర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ

ప్రస్తుతం జరుగుతున్న పనులు ,19 జూన్ న శంఖుస్థాపన చేసిన పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రెండు నియోజకవర్గాలకు సంబంధించిన నూతనంగా మంజూరైన డబుల్ రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్లు ను త్వరగా పూర్తి చేయాలని కోరారు. అనంతగిరి నుండి చనుపల్లికి డబుల్ రోడ్డు కు రూ. 20 కోట్లు, బరఖత్‌గూడెం నుండి కాగిత రామచంద్రపురం వరకు డబుల్ రోడ్డుకు రూ.20కోట్లు, ఎన్ హెచ్ 9 నుండి మోతె వరకు డబుల్ రోడ్డుకు రూ. 25 కోట్లు, మల్లారెడ్డిగూడెం నుండి రేవూరు మీదుగా రామాపురం వరకు డబుల్ రోడ్డుకు రూ. 20 కోట్లు, అమరవరం నుండి అలింగాపురం వరకు డబుల్ రోడ్డుకు రూ. 23 కోట్లు,

నేరేడుచెర్ల నుండి దూపాడు వరకు డబుల్ రోడ్డుకు రూ. 26 కోట్లు, మంజూరు అయినట్లు తెలిపారు.

నూతనంగా ఏర్పడిన అనంతగిరి, పాలకీడు, చింతలపాలెం మండలాలకు చెందిన తహశీల్దార్, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్ ల కార్యాలయ పక్కా భవనాల నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని మంత్రి ఉత్తమ్,కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డిలు అధికారులకు సూచించారు..

# అధికారుల నిర్లక్ష్యంతో పడకేసిన పారిశుద్ధ్యం

మొదటి పేజీ తరువాయి...

తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోక పోవడం వలన దోమలకు వంత పలుకుతున్నారేమో అనే సందేహం కలగక మానదు. తెలంగాణ రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోని సర్పంచ్ ల పదవి కాలం ముగియడంతో ప్రతి రెండు గ్రామాలకు ప్రత్యేక అధికారిని ఒకరిని నియమించారు. ప్రత్యేక అధికారులు గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇది ఉండగా మోతె మండల పరిధిలోని బుర్కచర్ల ఆవాసి గ్రామ మైన మేకల పాటి తండాలో సైడ్ కాల్వ లో చెత్త చెదారం పేరుకు






పోవడం తో ఆ గ్రామ ప్రజలు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామ సెక్రెటరీ కి పలుమార్లు ఫిర్యాదు చేసిన చేపిస్తానంటూ చేపించకపోవడంతో వలన వర్షాలు రావడంతో మురికి నీటిలో దోమలు చేరి రాత్రి వేళల్లో నిద్ర పట్టక వృద్ధులు, పేదవాళ్లు,పిల్లలు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కనీసం నెలల తరుబడి దోమల మందు కూడా చల్లకుండా ఉండడం వల్లనే గ్రామాలలో దోమల సమస్యలు ఎక్కువ గా తలెత్తుతున్నాయి. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి సైడ్ కాలువను శుభ్రం చేయించి దోమల నుండి మాకు విముక్తి కలిగించాలని కోరుకుంటున్నారు.

మా తండాలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని ముఖ్యంగా గ్రామస్తులము రోగాల బారిన పడకుండా ఉండాలంటే తక్షణమే స్పందించి సైడ్ కాలువను మురుకునీటిని శుభ్రం చేయించి నీటిని మోరీలోకి పంపించాలని వేడుకుంటున్నాం. లేదంటే ఆ సైడ్ కాలువను పూడ్చివేస్తామన్నారు. అప్పుడైనా అధికారులకు కనువిప్పు కలుగుతుందేమో చూద్దామన్నారు.

# మాజీ కౌన్సిలర్ కోడిరెక్క అమృతంవర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ,జూన్ 23,( ప్రజా జ్యోతి ) : మాజి మున్సిపల్ కౌన్సిలర్, సీనియర్ నాయకులు కోడిరెక్క అమృతం 21వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి( బిఎల్ఆర్ ) అమృతం విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమృతం చేసిన సేవలు కొనియాడారు.వారి కుటుంబసభ్యుల ఐకమత్యం, సామాజిక సేవలను అభినందించి ప్రతి ఒక్క కుటుంబం ఈ విధంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇక్కడ వున్న రాజకీయ చైతన్యం, కూడా ఎంతగానో ఆకట్టుకుందన్నారు.ఈ సందర్భంగా అమృతం కుటుంబ సభ్యులు పేద విద్యార్థులకు అందజేయాలంటూ 100 నోట్ బుక్స్ ను ఎమ్మెల్యేకి అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడిరెక్క శౌరీ ఎమ్మెల్యే తల్లిదండ్రుల ఫోటోను జ్ఞాపికగా అందించారు. అనంతరం 38 వార్డ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించారు. స్థానిక ఆర్సిఎం చర్చిలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. వార్డ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముండ్లగిరి. కాంతయ్య, ట్రాన్స్ కో ఏడీఇ కోడిరెక్క రవి, కె.రాజేందర్ కుమార్, రాజారత్నం,ఏ ఓ నూతన్,సన్నీ, కోడి రెక్కకిరణ్ , తాళ్ళపల్లి నాగయ్య, మర్రి జోజీ, మట్టయ్యా, వార్డ్ ఇన్చార్జి ఇంద్రకుమార్,యువజన నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఆనందం తో జేజేలు పలుకుతున్న భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు



భువనగిరి,జూన్ 23 (ప్రజాజ్యోతి): భువనగిరి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ,ఏరియా ఆసుపత్రి లో గత 16,నెలలుగా ఔట్ సోర్సింగ్ బేసిక్ లో పనిచేస్తూ గత 14 నెలలుగా,జీతాలు ఇవ్వకుండా ఉద్యోగం నుండి తొలగిం చబడిన,7గురు సిబ్బంది భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే,కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ని వారం రోజుల క్రితం కలిసి వారి బాధను ఎమ్మెల్యే కు తెలియజేయగానే వెంటనే మంచి హృదయం తో స్పందించి హెల్త్ కమీషనర్ తో మాట్లాడి,వారికి 14 నెలల జీతం,ఇప్పించి తిరిగి విధుల్లో ఉద్యోగం చేర్పించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు పెద్ద పీట వేస్తూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకుం టున్నారని అన్నారు. అలాగే భువనగిరి నియోజ కవర్గం లో పేదలకు సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన నేరుగా క్యాంప్ కార్యాలయం లో తన వద్దకు రావాలని వెంటనే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే ఆసుపత్రి లో తిరిగి ఉద్యోగాలు పొందిన ఉద్యోగులు మాట్లాడుతూ గత ప్రభుత్వం కానీ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గాని మా బాధలు పట్టించుకోలేదని ఇన్ని రోజులు నరకయాతన అనుభవిస్తూ,మా జీవనాన్ని కొనసాగించామని అన్నారు.

ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వద్దకు వెళ్లి మా బాధలు,చెప్పడం తో వెంటనే స్పందించి 14నెలల బకాయివేతనం ఇప్పించడం జరిగిందని,మాకు తిరిగి విధుల్లో చేర్పించి మా బతుకులు,మళ్ళీ సాధారణం గా మారడానికి కృషి చేసిన ఎమ్మెల్యే ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, మనసారా దీవించడం జరిగిందని అన్నారు.అదే విధంగా ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్య వాదములు తెలిపి సన్మానం చేయడం జరిగిందని అన్నారు.

# అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర



నడిగూడెం, జూన్ 23, ప్రజా జ్యోతి: నడిగూడెం గ్రామం లో గంగమ్మ తల్లి జాతర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలో యాదవ కులస్తులు గంగమ్మ తల్లి జాతర పురస్కరించుకొని వేళా తాళాలతో డీజే లతో గంగమ్మ తల్లి విగ్రహాలను గ్రామ వీధుల గుండా భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు, యాదవ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# రైతు రుణమాఫీ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన షేక్ నజీర్ ముస్లిం మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు

కోదాడ టౌన్ జూన్ 23( ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రైతులు బ్యాంకు రుణాలను మాఫీ చేయాలనిహాక్యాబినెట్ మీటింగ్ లో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల కోదాడ ముస్లిం మైనార్టీ షేక్ నజీర్ ఉపాధ్యక్షులు ఆదివారం ఓ ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రెండు దఫాలుగా రుణమాఫీ విడతల వారీగా చేయడంవల్ల అవి వడ్డీకే సరిపోయిందన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని రైతుల సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. కోదాడ పిఎసిఎస్ లో 2018 డిసెంబర్18 నుండి 2023 డిసెంబర్ 9 వరకు 2381 రైతుల కు చెందిన 11 కోట్ల రూపాయలు మాఫీ కానున్నాయని ఆయన తెలిపారు.





# శ్రీ జయశంకర పాలిమర్స్ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం

చివ్వెంల జూన్ 23(ప్రజాజ్యోతి):చివ్వెంల మండల దురాజ్ పల్లి గ్రామ సమీపంలో జయశంకర్ పాలిమర్స్ కంపెనీలో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.చివ్వెంల మండల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షార్ట్ సర్క్యూట్ వల్ల ఒక్కసారిగా ఆ కంపెనీ గోడౌన్ లో మంటలు చెలరేగాయని స్థానికులు తెలిపారు.ఆ మంటల్లో పేపర్ ప్లేట్స్ కి సంబంధించిన వస్తువులు,ముడి సరుకులు పూర్తిగా దగ్ధం అయ్యాయి.ఈ ఘటనను గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్ వాహనంతో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.ఈ కంపెనీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మార్కెట్ చైర్మన్ యలగందుల. వెంకటేశ్వర్లు కి చెందినది తెలిపారు.అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైన సరుకుల విలువ సుమారు రూ.ఒక కోటి 50 లక్షల రూపాయల వరకు నష్టం జరిగినట్టు వై.వెంకటేశ్వర్లు,కుమారుడు యలగందల సిద్ధార్థ తెలిపారు. వై వెంకటేశ్వర్లు కుమారుడు యలగందల సిద్ధార్థ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై కనకరత్నం తెలిపారు.

# ఘనంగా గంగమ్మ జాతర



చిలుకూరు జూన్ 23 (ప్రజా జ్యోతి): మండల కేంద్రం లోని పాత చిలుకూరులో గిరి పుత్రులు (యాదవులు) గంగమ్మ జాతరను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు వండుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. సాంప్రదాయ నృత్యంతో ఊరేగింపుగా బోనాలను అమ్మవారి దగ్గరికి తీసుకెళ్లారు. దీంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామ పెద్దలు, గిరి పుత్రులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి

కోదాడ టౌన్ జూన్ 23 ( ప్రజా జ్యోతి): ఎన్నికల హామీల్లో భాగంగా ఒకే దఫా 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిలిచిందని కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పిఎస్ సిఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కోదాడ పిఎసిఎస్ పరిధిలో ప్రభుత్వం నిర్ణయించిన కట్ ఆఫ్ తేదీ డిసెంబర్ 9 2023 నాటికి 2,381 మంది రుణగ్రహీతులకు 11 కోట్ల రూపాయల రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ఇంత భారీ మొత్తంలో రైతు రుణమాఫీ చేయడం చరిత్రలో రికార్డు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 47 లక్షల మంది రైతులు ప్రభుత్వ నిర్ణయంతో లబ్ధి పొందుతున్నారని ఆయన హర్షం వ్యక్తం చేస్తూ తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రివర్గానికి తెలంగాణ రైతాంగం రుణపడి ఉంటుందన్నారు



# ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి మంత్రి పదవి ఇవ్వాలి

నడిగూడెం, జూన్ 23, ప్రజా జ్యోతి: రైతు ను రాజుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరి సుధీర్ కోదాడ నియోజకవర్గ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి గారికి రాష్ట్ర క్యాబినెట్ మంత్రి పదవి కల్పించాలని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరి సుధీర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన 30 సంవత్సరాల నుండి కోదాడ నియోజకవర్గంలో గెలిచిన ఓడిన అధికారం ఉన్న లేకున్నా నీతి నిజాయితీగా మచ్చలేని నాయకురాలుగా అనునిత్యం అభివృద్ధి కోసం ప్రజల కోసం పనిచేస్తూ తనకు కేటాయించిన నిధులను 100కు 100% నియోజకవర్గంలో ఉన్న గ్రామాల అభివృద్ధికి కేటాయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడుపుతున్నారన్నారు మహిళా నాయకురాలుగా ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం ప్రజా సేవ



చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతికి మంత్రి పదవి ఇవ్వాలని తద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు అప్పుడు ఇప్పుడు ఎప్పుడైనా దేశంలో రాష్ట్రంలో ఉన్న రైతులకు వెన్నును దండుగా ఉండి రైతును రాజుగా చూసేది చూసింది చూడబోయేది కాంగ్రెస్ పార్టీనే అన్నారు ఏకకాలంలో రుణమాఫీ చేయటం హర్షినియమని గతంలో ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత గతంలో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు గడచిన పది సంవత్సరాలు బిజెపి బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు రైతులను నట్టేట ముంచాయన్నారు వారి కేవలం వ్యాపారస్తులకు మాత్రమే రుణమాఫీలు చేస్తారని ఎద్దేవా చేశారు

# చెస్ ఛాంపియన్ అభినవ్ క్రీడా ప్రతిభను ఆదర్శంగా తీసుకోవాలి

**సూర్యచంద్రులు ఉన్నంతవరకు చెస్ క్రీడలో అభినవ్ పేరుంటుంది**

**అభినవ్ ను స్ఫూర్తిగా తీసుకొని చెస్ క్రీడలో యువ క్రీడాకారులు ఎదగాలి**



కోదాడ టౌన్ జూన్ 23 ( ప్రజా జ్యోతి): చెస్ క్రీడలో ఆసియన్ ఛాంపియన్ గా ఎదిగి కోదాడ పట్టణ పేరును ఖండాంతరాలకు వ్యాపింపజేసిన మేకల అభినవ్ చిరస్మరణీయుడని టి పి సి సి డెలిగేట్ సిహెచ్. లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా చెస్ ఛాంపియన్ మేకల అభినవ్ జయంతి సందర్భంగా దొంగరి. శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అభినవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చెస్ క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో అభినవ్ మృతి చెందడం భారతదేశ క్రీడా రంగానికి తీరని లోటు అన్నారు. పదేళ్ల వయసులోనే ఆసియన్ ఛాంపియన్ షిప్,ఇరాన్ ప్రపంచ యూత్ చెస్ ఫెస్టివల్,బగాపేసా, స్పెయిన్ ఛాంపియన్‌షిప్‌లు సాధించి చెస్ క్రీడకుహొవన్నె తెచ్చిన క్రీడాకారుడు అభినవ్ అన్నారు. అభినవ్ ప్రతిభను మార్గదర్శకంగా తీసుకొని యువకులు చెస్ క్రీడలో రాణించాలని అన్నారు. దేశానికి ఘన కీర్తి సాధించిన అభినవ్ పేరు చెస్ క్రీడలో సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఉంటుందన్నారు. అభినవ్ తండ్రి మేకల. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 26 న నయా నగర్ వీధిలో అభినవ్ ఆర్చి స్థానిక ఎమ్మెల్యే పద్మావతి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అభినవ పేరుతో చెస్ క్రీడా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మేకల అభినవ్ తల్లిదండ్రులు మేకల. అరుణ, వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి. రామారావు మాజీ సర్పంచ్,డిసిసి ఉపాధ్యక్షులు పారా. సీతయ్య, కౌన్సిలర్ చందర్ రావు, గంధం. యాదగిరి, బిజెపి నాయకులు బొలిశెట్టి. కృష్ణయ్య, తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని. సైదేశ్వరరావు,సామినేని. రమేష్, బషీర్,మాజీ కౌన్సిలర్ కొమరగిరి. రంగారావు, డాక్టర్ బ్రహ్మం, ఈదుల. కృష్ణయ్య, ముత్తినేని. సైదేశ్వరరావు, దొంగరి. శ్రీను, ముత్తి నేని. కోటేశ్వరరావు, ధనమూర్తి, వెంకట్, సంజయ్. పత్తిపాక. జనార్ధన్, గంధం. పాండు తదితరులు పాల్గొన్నారు..

# వ్యవసాయ బోరు మోటార్ల వైరు చోరీ



చౌటుప్పల్, జూన్ 23 (ప్రజాజ్యోతి) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం లో శనివారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. వరి పొలాలకు నీరందించే 3 బోరు మోటార్ల కాపర్ వైరు ఎత్తుకెళ్లారు. పొద్దున్నే తమ పొలాలకు నీరు పెట్టేందుకు వెళ్లిన రైతులు బోర్ల వద్ద తెగిపోయిన విద్యుత్ వైర్లు, ఊడిపోయిన బోరు మోటార్లను చూసి ఆశ్చర్యపోయారు. ఒక్కో మోటారును బోరులోంచి బయటకు తీసి వైర్లు, మళ్లీ దించేందుకు ఒక్కొక్క రైతుకు రూ.10 నుంచి రూ.15 వేల ఖర్చవుతుందని బూసిరెడ్డి మహేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వరకాంతం లింగం రెడ్డి,పినింటి బుచ్చి రెడ్డి లు ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తంగా రూ.50 వేల నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు. దుండగులను పట్టుకుని శిక్షించాలని, తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పాల సంఘం డైరెక్టర్లు

నల్లగొండ జూన్ 23(ప్రజాజ్యోతి): నల్లగొండ మండలం పెద్ద సూరారం గ్రామానికి చెందిన పాల సంఘం డైరెక్టర్లు కోట్ల కరుణాకర్ రెడ్డి, కోట్ల లక్ష్మారెడ్డి ఎర్రమద నర్సిరెడ్డిలు టీఆర్ఎస్ పార్టీ నుంచి ఆదివారం నల్లగొండలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి మంత్రి కోమటిరెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ పెండం రత్నమాల పాండు, తిప్పర్తి మాజీ వైస్ ఎంపీపీ పెండెం అరుణ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి గిరి, ఎంపీటీసీ పెండెం పాండు,ఎర్ర మాధవ రత్నారెడ్డి, వల్లపు కరుణాకర్ రెడ్డి, రామలింగం, ఎర్ర మాద మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



# బహదూర్ పేట చైర్మన్‌గా బర్మా మధు

**నూతన కార్యవర్గాన్ని సన్మానించిన కుండే సంపత్**



ఆలేరు జూన్ 23, (ప్రజా జ్యోతి):ఆలేరు మున్సిపల్ పరిధిలోని బహదూర్ పేట మదర్ డైరీ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షునిగా ఎన్నికలు ఆదివారం రోజున స్థానిక మదర్ డైరీ కార్యాలయంలో నిర్వహించారు. నూతన చైర్మన్ గా రెండవసారి బర్మా మధు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధి కి నా వంతు కృషి చేస్తానని, పాడి రైతులకు సకాలంలో బిల్లులు అందేలా చేస్తానని అన్నారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘం డైరెక్టర్లకు పాల ఉత్పత్తిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన డైరెక్టర్లుగా వట్టిపల్లి మొగలి మల్లయ్య, కుళ్ళ రామ్ నర్సయ్య, ఎన్నికయ్యారు. అనంతరం . నూతన చైర్మన్ కు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుండే సంపత్ అధ్యర్యంలో ఘనం గా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ రాయపూరం నర్సింహులు, కుళ్ళ వెంకటేష్, కమ్మంపల్లి శ్రీరాములు, వస్పరి బాలయ్య, కుళ్ళ శ్రీశైలం, బండ్రు బిక్షపతి, రాయపూరం సుధాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# శహాబాస్.. వన్ టౌన్ పోలీసులు

**48గంటల్లో బధిర మైనర్ బాలిక కిడ్నాప్ కేసు చేదించారు...**

**సురక్షితంగా తల్లిదండ్రుల చెంత చేర్చారు**

మిర్యాలగూడ,జూన్ 23,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలో కిడ్నాప్ గురైన బధిర (పుట్టు మూగ, చెవుడు ) మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో చాకచక్యంగా వ్యవహరించి 48 గంటల్లో కేసును చేదించి, నిందితున్ని అరెస్టు చేసి, బాలిక ను తల్లిదండ్రుల చెంతకు సురక్షితంగా చేర్చిన వన్ టౌన్ పోలీసులు అందరిచేత శహబాస్ అనిపించుకున్నారు. వివరాలు ఇలా ఉన్నవి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతానికి చెందిన 16 సంవత్సరాల భధిర బాలికను సమీపంలో ఓ ప్లాంట్ లో పనిచేస్తున్న వలస కూలీ అయిన యువకుడు మాయమాటలతో మభ్యపెట్టి ఈనెల 19 వ తారీకు రాత్రి బాలికను కిడ్నాప్ చేసి తీసుకెళ్లాడు. బాలిక తల్లిదండ్రులు వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సిఐ సుధాకర్ ఆధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సీసీటీవీ ఫుటేజ్ దృశ్యాలు, మొబైల్ సిగ్నల్స్ ఆధారంగా బాలిక ఆంధ్రప్రదేశ్లోని మచిలీపట్నం వద్ద ఉన్నట్లు కనుగొన్నారు. ప్రత్యేక పోలీస్ బృందం వెంటనే అక్కడికి చేరుకొని నిందితుడిని,బాలికను అదుపులోకి తీసుకున్నారు. బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించి. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. తమ ఫిర్యాదు పై వెంటనే స్పందించి అమాయకురాలైన తమ బధిర కుమార్తెను క్షేమంగా ఇంటికి చేర్చిన ఒకటో పట్టణ పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించిన వన్టౌన్ సిఐ సుధాకర్,ఎస్సై లు శ్రీను నాయక్, రవి కుమార్, సిబ్బంది ని ఉన్నతాధికారులు ప్రశంసించారు. పట్టణ ప్రజలుహర్షం వ్యక్తం చేశారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





భువనగిరి,జూన్ 23 (ప్రజాజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్,మరియు సుమంత్ కంటి ఆసుపత్రి భువనగిరి వారి,ఆధ్వర్యంలోప్రతి ఆదివారం ఉచిత కంటి పరీక్షలు,మరియు ఉచిత శస్త్ర చికిత్సల శిబిరాన్ని ప్రారంభించిన డా.సోమవరపు రాంప్రసాద్,ఈ శిబిరం లో గవర్నర్, డా.పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి,డా.ఎడ్ల అనిల్ కుమార్ రెడ్డి, కొక్కలకొండ నిమ్మయ్య అసిస్టెంట్ గవర్నర్, పక్కిర్ కొండల్ రెడ్డి అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సోమవరపు రాంప్రసాద్ మాట్లాడుతూ,భువనగిరి రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినంద నీయమని కొనియాడారు.

పేద ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి సేవ కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలను ఆదుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా,35 మంది నిరు పేద,ప్రజలకు పరీక్షలు చేయగా,

11 మందికి రూ.1,50,000 విలువ శస్త్ర చికిత్సలు చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి,మాజీ అధ్యక్షులు జిల్లాల కొండల్ రెడ్డి,సద్ది వెంకటరెడ్డి,క్లబ్ కార్యదర్శి ఎండి,హనీఫ్ మెమన్,క్లబ్ కోశాధికారి,గుమ్మల మల్లేశం, సభ్యులు,బద్దం శ్రీనివాస్ రెడ్డి, సుమంత్ కంటి హాస్పిటల్ సిబ్బంది,రోగుల సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన మంత్రి

## శంకుస్థాపన చేసిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని దిశా నిర్దేశం



మునగాల జూన్ 23 (ప్రజా జ్యోతి): హైదరాబాదులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నీటిపారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి లు కోదాడ నియోజకవర్గ పరిధిలోని మునగాల మండలంలో ఆర్ అండ్ బి శాఖ పనులను (ఆర్ అండ్ బి) మోహన్ నాయక్ రాజేశ్వర్ రెడ్డి ,సీఈ (భవనాలు) , ఇతర ఆర్ అండ్ బి అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు ఈనెల 19వ తారీఖున శంకుస్థాపన చేసిన ఆర్ఎంపీ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. 20 కోట్ల రూపాయలతో బరాకతి గూడ టం నుండి కాగిత రామచంద్రపురం వరకు డబల్ రోడ్డు, 25 కోట్ల రూపాయలతో నేషనల్ హైవే 9 (ముద్దుల చెరువు స్టేజి) నుండి మోతే వరకు, 15 కోట్ల రూపాయలతో మునగాల నుండి గణపవరం వరకు డబల్ రోడ్డు కు గల పనులను నాణ్యతతో నిర్మించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



# పేద విద్యార్థులకు అండగా ఆసరా

## ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ చైర్మన్:- మేడి హరికృష్ణ

నార్కట్ పల్లి జూన్ 23( ప్రజా జ్యోతి) మండల కేంద్రానికి చెందిన పేద విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ ఆధ్యర్యంలో నిరుపేద విద్యార్థులకు నోట్ పుస్తకాలను ఆదివారం అందజేశారు. ఈ సందర్బంగా సంస్థ అద్యక్షులు మేడి హరికృష్ణ మాట్లాడ ుతూ ఎంతో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఆర్థిక ప్రోత్సహం లేక వెనుకబడి పోతున్నారని,అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సంస్థ సభ్యులు గడగోజు ఎల్లాచారి, లింగ స్వామి,రాజు,నర్సింహ్మా, వారి తల్లిండ్రులు పాల్గోన్నారు.

# బైకు అదుపుతప్పి అక్కడికక్కడే యువకుడు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

## గాయాలైన యువకుని పరిస్థితి విషమం



నాంపల్లి, జూన్, 23 (ప్రజా జ్యోతి):, బైక్ అదుపు తప్పి యువకుడు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘ టన నాంపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామాల్లో చోటు చేసుకుంది. మండలంలోని నెవిల్లగూడం గ్రామానికి చెందిన ఎస్కే జావీద్ (21),అదే గ్రామానికి ఎస్కే లతీఫ్ ఇద్దరు మర్రిగూడం నుండి బైక్ పై వస్తుండగా వడ్డేపల్లి మూల మలుపు వద్ద చెట్టును ఢీకొనడంతో బైక్ మీద నుంచి రాళ్లపై పడి అక్కడికక్కడే జావీద్ మృతి చెందగా, లతీఫ్ తీవ్ర గాయాలు కావడంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల వివరాల ప్రకారం మృతుని కుటుంబం నిరుపేద కుటుంబమని అన్నారు.తీవ్ర గాయాలైన యువకుడు మంచానికి పరిమితమని వైద్యులు తెలిపారని స్థానికులు తెలిపారు. ఇరువురి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై లచ్చిరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లచ్చిరెడ్డీ తెలిపారు.



# కోదాటి దశరధ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, జూన్ 23,( ప్రజా జ్యోతి ) : గోగువారిగూడెం గ్రామం లో కోదాటి దశరధ మూడో వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగిగా పని చేసి రిటైర్మెంట్ తర్వాత ఆల్ పెన్షనర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా నాయకుడిగా సేవలు అందించిన దశరధ, తన తుది శ్వాస వరకు నమ్మిన ఎర్రజెండా కొరకు సొంత ఊరు గోగువారిగూడెంలో, ఉద్యోగిగా పనిచేసిన ఖమ్మంలో ప్రజలకు సేవలందిచారని కొనియాడారు. ఆదివారం మూడో వర్ధంతి సందర్భంగా దశరథ కుటుంబ సభ్యులు తమ సొంత స్థలంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా ఎనభై నాలుగు గజాల స్థలాన్ని ఈరోజు గ్రామానికి అంకితం చేయడం అభినందించదగ్గ విషయమన్నారు.ఆల్ పెన్షనర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా రంగయ్య మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్నప్పుడు ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ లో, రిటైర్మెంట్ తర్వాత ఆల్ పెన్షనర్స్ యూనియన్ లో పెన్షనర్స్ సమస్యలపై దశరద అలుపెరగని పోరాటం చేసారన్నారు.కుటుంబ సభ్యులు దశరధవిగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమానికి కోదాటి గిరి అధ్యక్షత వహించగా, ఆల్ పెన్షనర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా నాయకులు కళ్యాణం నాగేశ్వరరావు,వాసిరెడ్డి వీరభద్రం,గోపీచంద్,వాసిరెడ్డి మల్లికార్జునరావు,జనార్ధనా స్వామి,టీడీపీ రాష్ట్ర నాయకులు పారుపల్లి సురేష్,గోగువారిగూడెం గ్రామ నాయకులు ఐనంపూడి సాంభయ్య,సంక్రాంతి వెంకటేశ్వరరావు,బండ్ల మట్టయ్య,మైలపల్లి వెంకటేశ్వరరావు,బంధనకంటి ద్రోణాచారి, సంక్రాంతి లక్ష్మణరావు కుటుంబ సభ్యులు కోదాటి కనకదుర్గ,శ్రీనివాస్ రావు,కొల్లు పద్మ,మాధవరావు, గోగువారిగూడెం గ్రామ అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.



## పందిర్లపల్లి చెరువును కాపాడేందుకు

# కదలిన అధికారులు

## హద్దుల ఏర్పాటు కు సర్వే ప్రారంభం



మిర్యాలగూడ, జూన్ 23, ( ప్రజా జ్యోతి ) : మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పందిర్లపల్లి చెరువు భూములను కబ్జాదారుల చెర విడిపించేందుకు రెవెన్యూ, నీటిపారుదల శాఖ,సర్వే అధికారులు కదిలారు.చెరువు భూముల కబ్జా తోపాటు, అక్రమంగా మట్టి తరలింపు వార్తలు దినపత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియా,యూ ట్యూబ్ చానెల్లలో పుంఖాను పుంఖాలుగా కథనాలు వస్తుండటంతో జిల్లా కలెక్టర్, ఆర్డిఓ ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి యుద్ధ ప్రాతిపదికన సర్వే చేపట్టారు. మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ బాలాజీనాయక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు టీ. రామకృష్ణ, సత్యనారాయణ, ఇద్దరు సర్వేయర్లు నాగార్జున, ఎండీ. ఖదీర్, నీటిపారుదల శాఖ ఎఈఈ విజయలక్ష్మిలతో సర్వే నిర్వహించారు.సర్వే నిర్వహించినంత వరకు హద్దులు నిర్ణయిస్తామని, ఇదే చెరువు అటు యాద్గారిపల్లి, ఇటు మిర్యాలగూడ పట్టణ శివారులో శిఖం భూమి విస్తరించి ఉండటంతో సోమవారం సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయిస్తామని తహసిల్దార్ హరిబాబు తెలిపారు.

# నీట్ పరీక్షను రద్దు చేయాలి

## యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్




హాలియా,జూన్23( ప్రజా జ్యోతి) : నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనా రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన బిజెపి కేంద్ర కార్యాలయం ముట్టడి కార్యక్రమలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ పరీక్ష కంటే రెండు రోజుల ముందే లీక్ కావడం జరిగిందని లక్షల రూపాయలకు పేపర్ ను అమ్ముకోవడం జరిగిందని విమర్శించారు.దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మోదీ ప్రభుత్వం మొత్తం విద్యావ్యవస్థను మాఫియాకు, అవినీతిపరులకు అప్పగించిందని ఆరోపించారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర మంత్రులను ప్రభుత్వం నుంచి తొలగించి పేపర్ లీకేజీ దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.లేని యెడల బిజెపి మంత్రులను ఎమ్మెల్యేలను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో యువజన,ఎన్ఎస్ యూఐ నాయకులు పాల్గొన్నారు.



# అందరం కలిసి బ్యాంక్ అభివృద్ధికి కృషి చేస్తాం

**నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం**

**చైర్మన్ తడక రమేష్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్**



భూదాన్ పోచంపల్లి, జూన్ 23 (ప్రజాజ్యోతి): నూతన పాలకవర్గం అందరం కలిసి బ్యాంక్ అభివృద్ధికి కృషి చేస్తామని చైర్మన్ తడక రమేష్ అన్నారు. పోచంపల్లి పట్టణ కేంద్రంలో అర్బన్ బ్యాంక్ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు చైర్మన్ గా తడక రమేష్ వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఎన్నికల అధికారి జి. శ్రీనివాస్ నూతన చైర్మన్,పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తడక రమేష్ సీఈవో సీత శ్రీనివాస్ వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం సూరపల్లి రమేష్, కొండమడుగు ఎల్లస్వామి, రాపోలు వేణు,గుండు కావ్య మధు,కర్నాటి భార్గవి బాలరాజు,ఏలే హరి శంకర్,బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్ర మాజీ మంత్రి శ్యామ ప్రసాద్ వర్ధంతి వేడుకలు

నాంపల్లి,జూన్,23(ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ నాంపల్లి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహ్ ఆధ్వర్యంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు,కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విభజించు పాలించు అనే కాంగ్రెస్ కుహనా రాజకీయాలను వ్యతిరేకించిన జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి ప్రాణత్యాగ ఫలితమే ఇవాళ జమ్ముకశ్మీర్ కు స్వేచ్ఛ లభించింది. ఆర్టికల్ 370 రద్దుతో ఆయన కల సార్థకమైందని అన్నారు.ఒక దేశంలో రెండు విధానాలు వద్దు అని ఒకే పాలన ఒకే విధానము ఉండాలని ఆ రోజు ఆయన అన్నారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోగుల వెంకట్ రెడ్డి, చిరుమామిళ్ల గిరిబాబు, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, కర్నాటి సాంబ శివ, జిల్లాబోయిన శివ, గౌరు వెంకటయ్య, పొగాకు రాములు, ఓం ప్రకాష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



కొండ మల్లేపల్లి, జూన్ 23, ప్రజా జ్యోతి: కొండ మల్లేపల్లి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం రోజున దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు, కొండ మల్లేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండ మల్లేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన కేబినెట్ మీటింగ్ లో 2 లక్షల రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకమని, మాట తప్పడం, మడమ తిప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు లేదని వారు అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విడతల వారిగా 10 ఏళ్ళలో 21 వేల కోట్ల రూపాయల రుణం మాఫీ చేస్తే, కాంగ్రెస్ పార్టీ కేవలం 9 నెలల ఏక కాలంలో 31 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేయబోతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రైతుల తరపున సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి రామావత్ లాలు నాయక్, పిల్లి రామస్వామి, సీనియర్ నాయకులు నాయిని ప్రభాకర్ రెడ్డి, పెద్దిశెట్టి సుధాకర్, మాజీ సర్పంచ్లు అందుగుల ముత్యాలు, కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్ మరియు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్, మాజీ వార్డ్ సభ్యులు కొడిదాల వెంకటయ్య, వస్కుల శ్రీనివాస్, కోట్ల జగదీశ్, కందుల వెంకట్ రెడ్డి, పిల్లి కృష్ణ యాదవ్, మోహన్ నాయక్, రాములు నాయక్, ఎలిమినేటి అజయ్, ఇస్లావత్ సురేష్ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో హనుమాన్ వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవం



కొండమల్లేపల్లి, జూన్ 23, ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి పట్టణంలోని నల్లగొండ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేయబడిన హనుమాన్ వాషింగ్ సెంటర్ ను ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకట్ రెడ్డి,గుర్రంపూడ్ ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి చేతుల



మీదుగా లాంచనంగా ప్రారంభించారు.అనంతరం నిర్వాహకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ వారిని శాలువాతో ఘనంగా సన్మానం చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం కృషితో ఎదగాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సహకం అందిస్తుంది అని,వివిధ రకాల పద్ధతిలో ఎటువంటి పత్రాలు లేకుండా బ్యాంకులు రుణాలు కూడ అందిస్తుంది అని తెలిపారు.ఎంతో అనుభవం,పరిజ్ఞానం కలిగిన వారిచే అన్ని రకాల వాహనాలు అతి తక్కువ ధరలకు సర్వీసింగ్ చేయబడును అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటయ్య,మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్,గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**రోగులకువైద్య సేవలతోపాటు, సహాయకులకు వసతులు ఏర్పాటు చేయాలంటూ ఆదేశం**

మిర్యాలగూడ, జూన్ 23, ( ప్రజా జ్యోతి ) : మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ )ఆదివారం వైద్యాధికారులతో కలసి పరిశీలించారు. ఆసుపత్రి లో వార్డు లను,పరిసరాలు పరిశీలించారు. ఆస్పత్రిలో పూర్తిగా శుభ్రత పాటించాలన్నారు.హాస్పిటల్ కి వచ్చే రోగులకు,వారి వెంట వచ్చే సహాయకులకు విశ్రాంతి తీసుకునే విధంగా చెట్లను, బల్లలను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా రోగుల కోసం తయారు చేసే భోజనాలను పరిశీలించారు. రోగులకు ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం ఏర్పడేలా వైద్యులు





అధికారులు కృషి చేయాలన్నారు.ఏరియా ఆసుపత్రి అంటే సొంత ఇల్లు ఎలా ఉంటుందో అంత శుభ్రంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సమరథ్ శ్రీనివాస్, స్థానిక డిప్యూటీ జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ కేసా రవి, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, వైద్యులు, బిఎల్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# జూబ్లీ పి పాయింట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సన్మానిస్తున్న హెూటల్ నిర్వాహకులు



ఆలేరు, జూన్ 23,(ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగుల ఆశించకుండా స్వయం ఉపాధితో నలుగురికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణం బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన కేఫ్ గోల్డెన్ జూబ్లీ టీ పాయింట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, స్వయం ఉపాధికి ప్రభుత్వం నిరుద్యోగులకు చేతన అందించేందుకు అనేక ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధితో తాను బ్రతుకుతూ నలుగురికి ఉపాధి కల్పించడం గొప్పతనమని అన్నారు. ఈ సందర్భంగా హెూటల్ నిర్వాహకులు బీర్ల ఐలయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం ఏ ఎజాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నీలం వెంకట్ స్వామి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కట్టే గుమ్ముల సాగర్ రెడ్డి, నాయకులు కందగట్ల నరేందర్, వల్లెపు ఉప్పలయ్య, ముదిగొండ శ్రీకాంత్, పోరెళ్ళ సతీష్, మల్లెల శ్రీకాంత్, మన్నె సంతోష్, బీజన భాస్కర్, ఆలేటి పాండు, కాసుల భాస్కర్, మెరుగు శ్రీధర్ తదితరులున్నారు.



## ఘనంగా నిర్మల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హాలియా,జూన్23(ప్రజా జ్యోతి) : హాలియా పట్టణంలోని నిర్మల ఉన్నత పాఠశాలలో 2003-2004 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకే చోట కలవడంతో ఆప్యాయంగా పలకరించుకుంటూ.తాము చదువుకున్న పాఠశాలను తిరుగుతూ ఒకరునొకరు తమ పూర్వజ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆనందంగా గడిపారు.నాడు తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,రాములు, సత్యనారాయణ,డొమినిక్,కమృద్ధీ న్,మేరీ,రాణి,రాజశ్రీ,వెల్మ లను శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బండి రమేష్, మధుకర్ రెడ్డి,నరేష్,కొండల్, ప్రభాకర్,రవి,కరుణాకర్,భవాని, మానస,రమ్య,ధరణి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామ్ సింగ్ నాయక్

దేవరకొండ జూన్ 23( ప్రజా జ్యోతి ) తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే ఐఏఎస్‌ల బదిలీలు ముమ్మరంగా కొనసాగాయి. అందులో భాగంగానే నల్లగొండ జిల్లాకు నూతన కలెక్టర్గా విచ్చేసిన నారాయణరెడ్డిని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రామ్ సింగ్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్‌తో మాట్లాడుతూ దేవరకొండకు సంబంధించిన పెండింగ్ పనులపై దృష్టి సారించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచ్ నాగరాజు, సిత్య నాయక్ తదితరులు పాల్గొన్నారు..

